మేడ్చల్ నుంచి అరుణాచలానికి బస్సు

ఈ నెల 19 నుంచి ప్రారంభం

మేడ్చల్, జూలై 15: 'మేడ్చల్ నుంచి అరుణాచలం' వరకు సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్టు మేడ్చల్ ఆర్టీసీ డిపో మేనేజర్ సుధాకర్ తెలిపారు. 19వ తేదీ సాయంత్రం ఏడు గంటలకు బస్సు ప్రారంభం అవుతుందన్నారు. బస్సు కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ మీదుగా అరుణాచలం వరకు వెళ్తుందన్నారు. టిక్కెట్ ధర రూ.3,900గా ఉంటుందన్నారు. భక్తుల సౌకర్యార్థం కల్పించిన ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు ఫోన్ నం. 98487 37131, 99592 26152లలో సంప్రదించాలన్నారు.

ఎడ్యుకేషన్ లోన్ పొందండి ఇలా..!

సిటీబ్యూరో, జూలై 15(నమస్తే తెలంగాణ): ఉన్నత విద్యనభ్యసించేందుకు విద్యార్థులకు రుణాలు మంజూరు చేయడానికి అనేక బ్యాంకులు అందుబాటులో ఉన్నాయని కో ఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు రుణాలు పొందడంపై సోమవారం షేక్‌పేటలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కాలేజీలో అవగాహన కార్యక్రమం జరిగింది. విద్యాలక్ష్మి పోర్టల్‌లో విద్యార్థులు ఎడ్యుకేషనల్ రుణాలు పొందొచ్చని వివరించారు. 7.5 లక్షల వరకు ఎలాంటి సెక్యూరిటీ అవసరం లేకుండా పొందొచ్చని తెలిపారు. విదేశీ విద్యకు రూ.40 లక్షల వరకు ఎలాంటి సెక్యూరిటీ అవసరం లేదని పేర్కొన్నారు. ఎడ్యుకేషన్‌లోన్‌లో భాగంగా రూ.1.5 కోట్ల వరకు పొందే వీలుందని వివరించారు. విదేశాల్లో చదివే విద్యార్థులు అందుకు సంబంధించిన అప్రూవ్డ్ యూనివర్సిటీ పత్రాలను సమర్పించాలని కోరారు.

చిన్న పాటి మార్పులే

సిటీబ్యూరో, జూలై 15 (నమస్తే తెలంగాణ): నగరంలో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ అలైన్‌మెంట్‌లో చిన్న పాటి మార్పులే ఉంటాయని, మరింత మెరుగుదల కోసమే చేస్తున్నామని మెట్రో రైలు సంస్థ వివరణ ఇచ్చింది. సోమవారం 'రెండో దశకు మెట్రోకు అడ్డంకులు' అనే శీర్షికతో వచ్చిన కథనానికి మెట్రో రైలు సంస్థ స్పందించింది. జాతీయ రహదారుల సంస్థతో సమన్వయంతోనే అడుగులు ప డుతున్నాయని, నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం లేదని, స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటున్నామని, రెండో దశకు సంబంధించిన డీపీఆర్ త్వరలోనే ఖరారు కానున్నదని పేర్కొన్నారు.

ప్రజావాణిలో 80 వినతులు

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 15: మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై 80 వినతులు వచ్చాయని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీఆర్వో హరిప్రియ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. నాగారంలో, నాగారం మున్సిపాలిటీలో నిర్వహించిన ప్రజవాణిలో పలు సమస్యలపై నాలుగు ఫిర్యాదులు వచ్చినట్లు కమినర్ రాజేందర్ తెలిపారు.

ఫోర్జరీ కేసులో బుక్కైన జీహెచ్ఎంసీ ఉద్యోగి

సిటీబ్యూరో, జూలై 15(నమస్తే తెలంగాణ): జీహెచ్ఎంసీ వైద్యారోగ్య శాఖ (సీఎం అండ్ హెచ్ఓ) పరిధిలో రెగ్యూలర్‌గా పనిచేసే జూనియర్ అసిస్టెంట్ నరేశ్ ఓ ఉన్నతాధికారి సంతకాన్ని ఫోర్జరీ చేసి అడ్డంగా బుక్కయ్యారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో సదరు నరేశ్ నాలుగు రోజుల పాటు వ్యక్తిగత సెలవుపై వెళ్లగా, ఆ సమయాన్ని ఎన్నికల విధుల్లో పాల్గొన్నట్లు చార్మినార్ జోన్‌లో ఎన్నికల అధికారి (డీఎఓ) ప్రవీణ్ సంతకాన్ని ఫోర్జరీ చేసి పూర్తి వేతనాన్ని కొట్టేసే ప్రయత్నం చేశాడు. ఆడిటింగ్ ఆఫీసర్లకు అనుమానం వచ్చి నరేశ్ ఎన్నికల విధులు చేశారా? లే దా? సంతకం మీదేనా? అని అధికారి ప్రవీణ్‌ను ఆరా తీయగా, ఆ సంతకం ఫోర్జరీ అని తేలింది. ఉన్నతాధికారి ప్రమేయం లేకుండా ఫోర్జరీ సంతకంతో తప్పు దోవ పట్టించిన సదరు నరేశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆడిటింగ్ సెక్షన్ అధికారులు ఈ విషయాన్ని సీఎం అండ్ హెచ్ఓ డా.పద్మజకు వివరించారు. వెంటనే నరేశ్‌పై చర్యలకు డాక్టర్ పద్మజ సిఫారసు చేయగా, నరేశ్‌పై చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేశారు. నరేశ్ తరహాలో మరెంత మంది ఉ న్నారో.. అన్న చర్చ ఉద్యోగుల్లో మొదలైంది.

సిబ్బంది లేమి.. హెచ్ఎండీఏ బలపడేనా?

పలు విభాగాలలో వేధిస్తున్న సిబ్బంది కొరత

ఖజానా నింపే ప్లానింగ్ విభాగంలో చాలీ చాలని సిబ్బంది

నియామకాలపై దృష్టిపెట్టని సర్కారు - ఎక్కడి పనులు అక్కడే

సిటీబ్యూరో, జూలై 15(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ నగరం ఓ విశ్వనగరం. కాని, నగర పాలనకు సంబంధించిన అన్ని శాఖలలోనూ సిబ్బంది కొరవడి, సేవలు స్తంభించిపోయాయి. ప్రభుత్వ అధినేతలకు, యంత్రాంగానికి పలు అంశాలపై అవగాహన లేక పాలనా వ్యవస్థ కుంటుపడిపోయింది. ఏ విభాగంలో చూసినా సిబ్బంది కొరవడి, ప్రజలకు సేవలందే పరిస్థితి కనిపించడం లేదు. అయితే, హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దడంలో హెచ్ఎండీఏది కీలక పాత్ర. ఏడు జిల్లాల పరిధిలో విస్తరించి, మౌలిక వసతులు, భవన నిర్మాణ అనుమతులలో అత్యంత ప్రముఖ పాత్రను పోషిస్తుంది. హైదరాబాద్ పరిధిని విస్తరించేలా, అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామంటూ ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. అదే సమయంలో హెచ్ఎండీఏను మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. కానీ, సంస్థ బలోపేతానికి అవసరమైన మానవ వనరుల కొరత ఇప్పుడూ ఆ సంస్థను వేధిస్తున్నాయి. ఏళ్లుగా ఉద్యోగాల భర్తీ లేకపోవడంతో, డిప్యూటేషన్ ఉద్యోగులతో నెట్టుకొస్తుంది. దీంతో హెచ్ఎండీఏ అధికారులను పూర్తి స్థాయిలో అమలులోకి రావడంలో జాప్యం జరుగుతుంది. గడిచిన కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలను ఇకనైనా భర్తీ చేస్తే గానీ హెచ్ఎండీఏ బలోపేతం సాధ్యం కాదనీ పలువురు ఉద్యోగులు చెబుతున్నారు.

అనుమతుల కల్పనలో హెచ్ఎండీఏది ప్రధాన పాత్ర

భారీ లే అవుట్లు, ఎకరాల్లో ల్యాండ్ పూలింగ్ ప్రాజెక్టులు, సిటీ నలువైపులా కొత్త కొత్త టౌన్‌షిప్‌లకు అనుమతులు ఇవ్వడంలో హెచ్ఎండీఏదీ ప్రధాన పాత్ర. అంతే కాకుండా నగరానికి మణిహారంగా ఉన్న ఓఆర్ఆర్ నిర్వహణ, అవుటర్‌కు సమీపంలో లంగ్ స్పేస్‌ను పెంచడంలో కీలకమైన అర్బన్ ఫారెస్ట్ పార్కుల నిర్మాణంతో పాటుగా మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణం వంటి వ్యవహారాలన్నీ హెచ్ఎండీఏ నిర్వహిస్తోంది. ఇందులో ప్లానింగ్, ఇంజనీరింగ్‌తో పాటు అర్బన్ ఫారెస్ట్రీ వంటి ప్రధాన విభాగాలు ఉండగా, హెచ్ఎండీఏ ఇప్పటివరకు ఎన్నో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులు, నిర్మాణ అనుమతులను జారీ చేసింది. ఓ వైపు నిర్మాణ అనుమతులకు ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చినా, నిర్మాణ అనుమతులను పర్యవేక్షించడానికి ప్లానింగ్ విభాగంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. అదే విధంగా కీలకమైన ప్రాజెక్టులను చేపట్టే ఇంజనీరింగ్ విభాగం కూడా చాలీచాలనీ సిబ్బందితో నెట్టుకొస్తుంది. ఎక్కడా ఏ ప్రాజెక్టును చేపట్టాలి. ఎప్పుడూ వాటిని పూర్తి చేయాలనే విషయాలను పర్యవేక్షించేందుకు సిబ్బంది కరువైంది. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్ఎండీఏ పరిధిని ట్రిపుల్ ఆర్ వరకు విస్తరించాలనే ప్రతిపాదనలను తెర మీదకు తీసుకువస్తున్న తరుణంలో, సిబ్బంది కొరత ఇప్పుడు ఆ విభాగంలో చర్చనీయాంశంగా మారింది. 18 ఏండ్ల కిందట హెచ్ఎండీఏకు 600 పోస్టులు మంజూరైతే, ఇప్పటివరకు ఉద్యోగుల సంఖ్య 15శాతం లోపే ఉంటుంది. ఇక ఉద్యోగులందరినీ డిప్యూటేషన్, అవుట్ సోర్సింగ్ విధానంలో ఎప్పుడో భర్తీ చేసిన సిబ్బందితోనే ఇప్పటికీ నెట్టుకొస్తున్నారు.

సిబ్బంది భర్తీతోనే హెచ్ఎండీఏ బలోపేతం...

నిజానికి డిపార్ట్‌మెంట్ పాలనా వ్యవహారాలను చక్కబెట్టడంలో సమృద్ధిగా ఉండే సిబ్బందితోనే సాధ్యం. అయితే, ఇన్నాళ్లుగా డిప్యూటేషన్ విధానంలో నెట్టుకొచ్చినా, పరిధిని పెంచే యోచనలో ఉన్న ప్రభుత్వానికి భర్తీ విషయంపై దృష్టి పెట్టాలని అంటున్నారు. ప్రధానంగా ప్రభుత్వ ఖజానా నింపడంలో కీలకమైన ప్లానింగ్ విభాగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటివరకు మాతృ సంస్థ ఉద్యోగులను కాదనీ, డిప్యూటేషన్‌పై వచ్చిన అధికారులే వ్యవహారాలు చక్కబెట్టుస్తున్నారు. ఈ క్రమంలో బిల్డింగ్, లే అవుట్ అనుమతుల విషయంలో కీలకమైన ఈ విభాగాన్ని పూర్తి స్థాయిలో మాతృ సంస్థ ఉద్యోగులను తీసుకు రావడం వలన, పాలన వ్యవహారాల్లోనూ పారదర్శకత పెరుగుతుంది. కానీ, ప్రభుత్వం అవేవీ పట్టనట్లుగా కేవలం పరిధి పెంచి ఉన్న సిబ్బందితోనే నెట్టుకొస్తూ రెవెన్యూ పెంచుకునేందుకు దృష్టి సారించినట్లుగా తెలుస్తోంది. సిబ్బంది కొరత కారణంగా పని ఒత్తిడి పెరుగుతుందే తప్పా... సమర్థవంతంగా పనిచేసే సిబ్బంది లేరని హెచ్ఎండీఏ వర్గాలు చెబుతున్నాయి.

రెగ్యులర్ సిబ్బంది భర్తీ ఎప్పుడూ...?

తాము అధికారంలోకి వస్తే లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామంటూ చెప్పిన కాంగ్రెస్ అధినేత రేవంత్ రెడ్డి, ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాల భర్తీపై ఒక్కసారి కూడా చర్చించలేదు. ప్రధానంగా ప్రభుత్వానికి రెవెన్యూ తీసుకు రావడంలో కీలకమైన ప్లానింగ్ విభాగాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. తాజాగా అరకొర సిబ్బందితో నెట్టుకొస్తున్న ఉద్యోగులు, పూర్తి స్థాయి సిబ్బందిని నియమించాలని ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ లేఖలో జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ల కొరత తీవ్రంగా ఉందన్నారు. 44 మంది ఉండాల్సిన విభాగంలో కేవలం ఒక్కరే ఉన్నారని, మిగిలిన వారంతా అవుట్ సోర్సింగ్, డిప్యూటేషన్‌పై వచ్చినవారే ఉన్నారు. అదే విధంగా ఏఈఈ, జూనియర్ అసిస్టెంట్లు, అర్కిటెక్చరల్ డ్రాఫ్ట్‌మెన్, టైపిస్టులు ఇలా 200కు పైగా ఉద్యోగుల భర్తీ తక్షణమే చేయాలని కోరింది. అదే సమయంలో ఉద్యోగాల భర్తీ చేయకపోవడంతో అన్ని రిటైర్డ్ అయ్యేవారితో విభాగాలన్నీ ఖాళీ అవుతున్నాయని హెచ్ఎండీఏ వర్గాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో ఉద్యోగులకు వచ్చే ప్రమోషన్లలో అన్యాయం జరుగుతుందని, ఉన్నత స్థాయి క్యాడర్లలో ఉండే ఉద్యోగాలకు డీటీసీపీ, ఇతర ఇతర ఇంజనీరింగ్ శాఖల నుంచి ఉద్యోగులు రావడంతో, మాతృ సంస్థలో నియమితులైన ఉద్యోగులు పదోన్నతి అవకాశాలను కోల్పోతున్నారని చెబుతున్నారు. ఈ క్రమంలో హెచ్ఎండీఏ పరిధిని పెంచాలని భావిస్తున్న ప్రభుత్వం తొలుత పూర్తి స్థాయి సిబ్బంది నియామాకంపై దృష్టి పెట్టాలన్నారు. సరిపోయేంత సిబ్బంది ఉన్నప్పుడే హెచ్ఎండీఏ పాలనా వ్యవహారాలు మెరుగుపడతాయని, లేదంటే ఆదాయ వనరులను కోల్పోయే అవకాశం ఉంటుందని హెచ్ఎండీఏ వర్గాలు పేర్కొన్నాయి.

హౌసింగ్ సొసైటీలో అవకతవకలు జరగలేదు

భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్

రవీంద్రభారతి, జూలై 15: భాగ్యనగర్ ఎన్జీవో(గచ్చిబౌలి) ఎంఏసీ హౌసింగ్ సొసైటీలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, కొంతమంది పనిగట్టుకొని తమపై దుష్ప్రచారం చేస్తున్నారని, వారి ఆరోపణలలో ఎలాంటి వాస్తవం లేదని సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ స్పష్టం చేశారు. ఈ అంశంలో తాను ఏ విచారణకైనా సిద్ధమన్నారు. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సత్యనారాయణ గౌడ్ సొసైటీ డైరెక్టర్లతో కలిసి మాట్లాడారు. 2008లో శేరి లింగంపల్లి మండలం, గోపన్నపల్లిలోని సర్వే నం.36, 37లలో 189 ఎకరాల 11 గుంటల స్థలాన్ని ప్రభుత్వ ఉద్యోగుల ఇండ్ల స్థలాల కోసం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిందన్నారు. 2008లో అప్పటి సీఎం రాజశేఖర్‌రెడ్డి సొసైటీకి శంకుస్థాపన చేశారని, తమపై ఆరోపణలు చేసిన పాండు రంగారావు తమ సొసైటీ సభ్యుడే కాదని, ఆయనపై అనేక ఆరోపణలు ఉన్నాయని, కావాలనే భాగ్యనగర్ సొసైటీ సభ్యులైనా నాలుగు వేల మందికి ఇండ్ల స్థలాలు రాకుండా అడ్డుపడుతూ ఉద్యోగుల పొట్ట మీద కొడుతున్నాడని సత్యనారాయణ గౌడ్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి తమకు స్థలాన్ని అప్పగించడానికి సానుకూలంగా ఉన్నారని, దీనిని జీర్ణించుకోలేక పాండు రంగారావు తనపై, తమ సొసైటీ సభ్యులపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు.

జూనియర్ సివిల్ జడ్జి రాత పరీక్షలో.. బీసీలకు న్యాయం చేయండి

శాసన సభ స్పీకర్‌కు పలు బీసీ సంఘాల నేతల వినతి



స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న జక్కుల వంశీకృష్ణ

హిమాయత్‌నగర్, జూలై15: జూనియర్ సివిల్ జడ్జి నియామకాలకు జరిగే రాత పరీక్షలో బీసీలకు అన్యాయం జరుగుతుందని, వారికి న్యాయం జరిగేలా చొరవ తీసు కోవాలని తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను సోమవారం పలు బీసీ సంఘాల నేతలు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా న్యాయవాది జక్కుల వంశీకృష్ణ మాట్లాడుతూ, జూనియర్ సివిల్ జడ్జి పరీక్షకు సంబంధించి నోటిఫి కేషన్‌లో బీసీలకు రాత పరీక్ష, వైవా-వాయిస్‌లో కటాఫ్ మార్కుల సడలింపు లేకపోవడంతో బీసీ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బీసీ అభ్యర్థుల మార్కులలో సడలింపు చేసి తగిన న్యాయం చేయాలని కోరారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సానుకూలంగా స్పందించి సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి బీసీలకు తగిన న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని వంశీకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు గుజ్జ కృష్ణ, మల్లేశ్, రామకృష్ణ, ఎర్ర సత్యనారాయణ, సతీశ్ పాల్గొన్నారు.

సాహితీ సృజనకు సారస్వత పురస్కారాలు

తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి

తెలుగు సాహితీ ప్రముఖులకు పురస్కారాలను ప్రదానం చేసిన అనంతరం, సభలో ప్రసంగిస్తున్న ఆచార్య ఎల్లూరి శివారెడ్డి. చిత్రంలో పలువురు సాహితీవేత్తలు

తెలుగు యూనివర్సిటీ, జూలై 15: తెలంగాణ సాహిత్య సృజనాత్మక ప్రతిభ రచయితలలో ఉన్నతంగా ఉన్నదని తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. అబిడ్స్ తిలక్ రోడ్డులో గల తెలంగాణ సారస్వత పరిషత్తు తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలలో వెలువడిన ఉత్తమ గ్రంథాల రచయితలను రాష్ట్ర స్థాయి పురస్కారాలు సోమవారం పరిషత్తు ప్రాంగణంలో గల ఆడిటోరియంలో ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఆచార్య శివారెడ్డి ప్రసంగిస్తూ, సాహిత్య సృజనలో పోటీతత్వం ఉంటే సాహిత్య వికాసానికి మేలు జరుగుతుందన్నారు. 2024వ సంవత్సరానికి గాను పద్యగేయ కవిత్వంలో రాచాలపల్లి బాబు దేవిదాస శర్మ రచించిన 'శ్రీరామాయణోపనిషత్తు', వచన కవితలో తోటల నిర్మలారాణి రచించిన 'అద్దం నా చిరునామా కాదుగ' గ్రంథం, నవలా ప్రక్రియలో డాక్టర్ వెన్నం ఉపేందర్ రచించిన 'మత్తడి దుంకిన కోపుల నీళ్ళు' గ్రంథం, సాహిత్య విమర్శలో బండారి రాజ్ కుమార్ రచించిన 'తెలంగాణ కవి ముద్ర గ్రంథం', కథ ప్రక్రియలో డాక్టర్ పసునూరి రవీందర్ రచించిన 'కండీషన్స్ అప్లై..' గ్రంథం, ఇతరాలు విభాగంలో రావు పుల్లాచారి రచించిన రచ్చబండ నాటికల ప్రక్రియలకు గాను రచయితలకు ఉత్తమ గ్రంథ పురస్కారాలను అందజేశారు. పోలీస్ భూమేష్ రచించిన 'స్వేచ్ఛకు సంకెళ్ళు' కవితా సంపుటికి యువ పురస్కారం లభించింది. నలుగురు ప్రముఖులు డాక్టర్ శ్రీరంగాచార్య, జింబో(మాంగారి రాజేందర్), జయరాజు, బోరి మురళీధర్‌లకు వరిష్ట పురస్కారాలను ప్రదా నం చేశారు. ఉత్తమ గ్రంథ రచనలకు, వరిష్ట పురస్కారాలకు ఒక్కొక్కరికి రూ.20 వేలు, యువ పురస్కారానికి రూ.10 వేలు, జ్ఞాపికతో సత్కరించారు. కార్యక్రమంలో డా. జుర్రు చెన్నయ్య, రామ్మూర్తి పాల్గొన్నారు.

వైద్యులు, సిబ్బంది కొరత.. సేవలు నిల్

ప్రభుత్వాస్పత్రుల్లో అంతంత మాత్రంగానే వైద్యం

అందుబాటులో లేని సీజనల్ వ్యాధుల మందులు

ప్రైవేటు దవాఖానలను ఆశ్రయిస్తున్న ప్రజలు

మేడ్చల్, జూలై 15(నమస్తే తెలంగాణ): అత్యుత్తమ వైద్య సేవలకు పెట్టింది పేరు.. గత ప్రభుత్వం. ప్రజారోగ్య పరిరక్షణలో గత ప్రభుత్వ సేవలు అమోఘం. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ యంత్రాంగానికి ప్రజా సేవలపై, ఆరోగ్య వ్యవస్థపై, పాలనా తీరుపై సరైన అవగాహన లేక ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు కొరవడ్డాయి. ప్రభుత్వ పని తీరును గమనించిన ప్రజలు విసిగి వేసారి ప్రైవేట్ ఆసుత్రులను ఆశ్రయిస్తున్నారు. అయితే, ఇప్పుడు ప్రభుత్వ దవాఖానల్లో వైద్య సేవలు అంతంత మాత్రంగానే అందుతున్నాయి. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో అత్యధిక సంఖ్యలో ప్రభుత్వ దవాఖానలున్నా వైద్యులు, సిబ్బంది, సబ్ పోస్ట్‌ల సిబ్బంది కొరతతో పాటు ప్రస్తుతం మందుల కొరత ఏర్పడిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లాలోని మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలలో 26 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 12 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు,70 పల్లె దవాఖానలు, 112 బస్తీ దవాఖానలు ఉండగా, వైద్యులు, సిబ్బంది కొరత మూలంగా ప్రజలు ప్రైవేట్ దవాఖానలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లా వ్యాప్తంగా 35 వైద్యులు, 32 ల్యాబ్ టెక్నిషియన్లు, 130 నర్సులు పోస్టుల ఖాళీలతో పాటు సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో లేక పోవడం మూలంగా వైద్య సేవలందక ఇబ్బందులు పడుతున్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని శ్రీరంగవరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

పర్యవేక్షణ లేక నిర్లక్ష్యం..

జిల్లాలోని వివిధ పట్టణ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ దవాఖానాలలో పర్యవేక్షణ కొరవడటంతో వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్యులు, సిబ్బంది సరైన వేళలకు రాకపోవడంతో వైద్య సేవలకు వచ్చే రోగులకు ఇబ్బందికరంగా మారింది. సాధారణ జబ్బులు, జ్వరం, దగ్గు, ఒళ్లు నొప్పులకు సంబంధించిన మందులు అడపాదడపా లభించినప్పటికి సీజనల్ వ్యాధులకు సంబంధించి మందులు అందుబాటులో లేకపోవడంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. 24 గంటల రౌండ్‌క్లాక్ దవాఖానాలలో ఇదే పరిస్థితి ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలో 24 గంటలు వైద్య సేవలందించే 12 ప్రభుత్వ దవాఖానలు ఉండగా, ఇందులో నాలుగు దవాఖనాలలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేక పోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. మేడ్చల్, శామీర్‌పేట్ దవాఖనలను కమ్యూనిటీ హెల్త్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేసినప్పటికీ సరిపడా వసతులు కల్పించలేదు. ప్రభుత్వ దవాఖానలపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టక పోవడంతో వైద్య రంగ వ్యవస్థ చిన్నా భిన్నమైంది.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా

ట్రాఫిక్ సీఐ విజయ్‌మోహన్

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ

చౌటుప్పల్, జూలై 15 : ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే భారీగా జరిమానా తప్పదని ట్రాఫిక్ సీఐ విజయ్‌మోహన్ అన్నారు. సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో ట్రాఫిక్ నిబంధనలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. హెల్మెంట్, ట్రిపుల్ రైడింగ్‌కు రూ.వెయ్యి, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు రూ. 10 వేలు జరిమానా ఉందన్నారు. మైనర్లు వాహనాలు నడపితే తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ ఆంజనేయులు, కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

మాతృభమిపై మమకారంతో సేవాకార్యక్రమాలు

రామన్నపేట, జూలై15 : మాతృభూమిపై మమకారంతో బెస్ట్ సొసైటీ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు బొక్క ఈశ్వరయ్య అన్నారు. సోమవారం మండలంలోని కక్కిరేణి గ్రామ ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు, అంగన్‌వాడీ కేంద్రం పిల్లలకు పీకే మోహన్ సహకారంతో ప్లేట్లు, స్టేషనరీ, క్రీడా సామగ్రిని అందించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కర్నాటి వెంకటేశ్వర్లు, ఆర్గనైజర్ వేముల సైదులు, ప్రధానోపాధ్యాయులు హన్మంతరావు, రాజన్‌బాబు, భద్రయ్య, గణేశ్ పాల్గొన్నారు.

వ్యవసాయ పనుల్లో ఎమ్మెల్యే సామేల్

ధర్మారంలో తన వ్యవసాయ భూమిలో నారు పంచుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు, జూలై 15: మండలంలోని ధర్మారం గ్రామంలోని తన పొలంలో వ్యవసాయ పనుల్లో ఎమ్మెల్యే మందుల సామేల్ సోమవారం కూలీలతో కలిసి పాల్గొన్నారు. వరినాట్లు వేసే పనులు చేపట్టారు. తాను ఏస్థాయిలో ఉన్న వ్యవసాయాన్ని మర్చిపోనని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

మున్సిపుల పీహెచ్‌సీలో నిరంతర వైద్యం అందించాలి : సీపీఎం

రామన్నపేట, జూలై15: మండలంలోని మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్యం అందించాలని సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అధికారులను కోరారు. సోమవారం పీహెచ్‌సీని సీపీఎం నాయకులు సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 10గ్రామాలకు వైద్యసేవలు అందించే పీహెచ్‌సీలో ఒకే డాక్టర్, స్టాఫ్‌నర్స్ ఉండటంవల్ల రోగులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వైద్య సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తొలుపునూరి శ్రీనివాస్, నాయకులు తాళ్లపల్లి జితేందర్, చంద్రశేఖర్, మైనోద్దిన్, రమేశ్, మేడి యాదయ్య, యాదగిరి, సంధ్య, భరత్‌కుమార్, దినేశ్, సందీప్ పాల్గొన్నారు.

పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేత

చౌటుప్పల్ రూరల్, జూలై15 : మండలంలోని దేవలమ్మ నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం హైదరాబాద్‌కు చెందిన పోలా సునీతాకిరణ్ దంపతులు రూ.40 వేల విలువైన క్రీడా సామగ్రిని అందించారు. వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గురువారావు అభినందించారు. కార్యక్రమంలో నాగారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రికార్డ్ అసిస్టెంట్ ఆత్మహత్యకు కారకులను శిక్షించాలి

మౌనం పాటిస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

మోత్కూరు, జూలై15: కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల తాసీల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ ప్రసాద్ ఆత్మహత్యకు కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని వీఆర్ఏల పూర్వ హక్కుల సాధన సమితి రాష్ట్ర కో కన్వీనర్ దాసరి వీరన్న డిమాండ్ చేశారు. సోమవారం తాసీల్దార్ కార్యాలయం వద్ద ప్రసాద్ మృతికి సంతాప సూచికంగా మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాదాను నర్సింహ, బుంగ చరణ్‌